ప్రజాశక్తి

గురువారం 17 జూలై 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జాబ్ మేళాకు హాజరైన యువత

ఉద్యోగ ఉపాధి కేంద్రంగా బందరు

జాబ్ మేళాలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంను ఉద్యోగ ఉపాధి కేంద్రంగా మారుస్తానని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన (మిగతా 2లో)

స్మార్ట్ మీటర్లపై ఉద్యమం ఉధృతం

ఐక్య ప్రజా వేదిక రౌండ్‌టేబుల్‌లో నేతల పిలుపు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్మార్ట్ మీటర్లపై ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ఐక్య ప్రజా వేదిక ఆధ్వర్యంలో మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి లింగం ఫిలిప్ అధ్యక్షత వహించారు. రౌండ్‌టేబుల్‌లో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్ వినియోగదారులకు భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజా ఉద్యమాల ద్వారానే ఈ విధానాలను అడ్డుకోవడం సాధ్యమన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, గత వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి సాగిలపడి ప్రజలపై భారాలకు ఆమోదం తెలుపుతున్నాయని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని (మిగతా 2లో)

ఎన్‌టిటిపిఎస్‌లో రెండు వేర్వేరు ప్రమాదాలు

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం (ఎన్‌టిటిపిఎస్) సెక్టార్ – 1 క్రాష్ హౌస్‌లో బుధవారం ప్రమాదం జరిగింది. అలాగే ఎన్‌టిటిపిఎస్ లోకో షెడ్‌లో మరో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. సేకరించిన సమాచారం మేరకు బెల్ట్‌ల పైకి బొగ్గును నెట్టే క్రమంలో ఒక్కసారిగా లైనర్ ప్లేట్లు విరిగి పడిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురిపై బొగ్గు పడిపోయింది. వెంటనే పక్కనే ఉన్న కార్మికులు స్పందించి వారిని ప్రాణాలతో కాపాడారు. గత 20 రోజులుగా లైనర్ ప్లేట్లు బాగా లేవని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కార్మికులు చెబుతున్నారు. ఎల్‌ఎంబి ప్రసాద్ అనే అధికారి నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందంటున్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన నాని బాబు, మంగులు, దుర్గా ప్రసాద్‌లను వెంటనే ఆసుపత్రికి తరలించారు. మరో ప్రమాదంలో లోకో షెడ్‌లో పనిచేస్తున్న కార్మికుడిపై చెక్క పడటంతో నూజివీడు ప్రాంతం శోభనాపురానికి చెందిన గోపి అనే కాంట్రాక్టు కార్మికుడు గాయపడ్డాడు. అతడిని ఎన్‌టిటిపిఎస్ ఆస్పత్రికి తరలించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రమాదాలకు కారణమైన అధికారులు చర్యలు తీసుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. ఎన్‌టిటిపిఎస్‌లో నిరంతరం భద్రతా వైఫల్యం వల్ల కార్మికులు, ఉద్యోగులు, బూడిద కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, కానీ అధికా రులు పట్టించు కోవడం లేదని విమర్శించారు.

జారిపడిన బొగ్గు

నారాయణ కళాశాల విద్యార్థి ఆత్మహత్య

భవానీపురంలోని నారాయణ కళాశాల విద్యార్థి జీవన్ సాయి ఆత్మహత్యపై విద్యార్థి నిరసన తెలిపాయి. కళాశాల ముందు ధర్నా నిర్వహించాయి. దీంతో పోలీసులు వివిధ విద్యార్థి సంఘాల నేతలను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు పి.చైతన్య, ఎ.రవిచంద్ర, కె.శివారెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు షణ్ముఖ్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, గణేష్ తదితరులు ఉన్నారు. కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిసి ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామరాజ్ హరీష్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నేతల అరెస్టు సరికాదన్నారు.

నిరసన తెలుపుతున్న నేతలు

నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ కలకోటి శ్రీనివాస్ రెడ్డి గారికి, డైరెక్టర్స్ శ్రీ పామర్తి శ్రీనివాసరావు, శ్రీ గంపా శ్రీనివాసరావు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

అవుతు శివారెడ్డి పంచాయితీ మాజీ సభ్యులు	డిల్లీ వెంకటేశ్వరరావు Ex. PACS డైరెక్టర్
భూక్యా భాస్కర్ నాయక్	బొంతు శ్రీనివాసరెడ్డి (రమణమ్మ) Ex. PACS డైరెక్టర్
దేవగిరి రంగారెడ్డి	బేతపూడి నాని
పరసా చైతన్య	కలకోటి కృష్ణారెడ్డి
పోలారెడ్డి శ్రీనివాసరెడ్డి	వుయ్యూరు రాజశేఖర్

భూముల బాల శేఖర్‌రెడ్డి (బి.బి.యస్.ఆర్)

ఈత సరదా ఇద్దరి ప్రాణాలు తీసింది

ప్రజాశక్తి - గన్నవరం : ఈత సరదా ఇద్దరు బాలుర ప్రాణాలను బలి తీసుకుంది. ఈ సంఘటన కృష్ణాజిల్లా గన్నవరం కొనాయి చెరువు వద్ద బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గన్నవరం కొత్తపేటకు చెందిన పంచాయతీ కాంట్రాక్టు కార్మికుడు పోట్రు నరసింహారావు కుమారుడు పోట్రు సతీష్ (15) మానసిక వికలాంగుడు. ఇటీవలే పదో తరగతి ఉత్తీర్ణుడయ్యాడు. అలాగే తాపీ కార్మికుడు దుర్గారావు కుమారుడు నక్క చైతన్య (12) 8వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ స్నేహితులు. మధ్యాహ్నం సరదాగా ఈత కొడదామని కోనాయి చెరువు పక్కనే ఉన్న తొండం గట్టు వాగు వద్దకు వెళ్లారు. వీరితోపాటు మరో బాలుడు వెళ్లాడు. అయితే సతీష్, చైతన్య వాగులో దిగారు. వెంటనే ఊబిలోకి దిగబడి పోయారు. మునిగిపోతూ కేకలు వేశారు. వీరిద్దరికీ ఈత రాదు. స్నేహితులు నీటిలో మునిగిపోవడాన్ని గట్టుమీద ఉండి గమనించిన మరో బాలుడు వెంటనే పరుగున వెళ్లి స్థానికులకు చెప్పాడు. వారంతా హుటాహుటిన చెరువు వద్దకు వచ్చారు. అప్పటికే చెరువులో మునిగిపోయారు. స్థానికులు ఆ ఇద్దరు పిల్లల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రద్ధాంజలి

కీ॥శే॥ నాదెళ్ళ తులశీరత్నం గారు

వ్యవస్థాపకులు : శ్రీ కృష్ణసాయి ధ్యానమందిరం, పిహెచ్‌సి స్థల వితరణశీలి, పురిటిగడ్డ, చల్లపల్లి మండలం.

మరణం : 07-07-2025

పిహెచ్‌సి భవన స్థల దాత, శ్రీ కృష్ణసాయి ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు కీ॥శే॥ నాదెళ్ళ తులశీరత్నం W/o (లేటు) వెంకట సుబ్బయ్య మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు -కోడళ్ళు
నాదెళ్ళ వెంకట శివరామకృష్ణ - రజితలక్ష్మి
Retd. RTO
మనుమడు, మనుమరాళ్ళు
నాదెళ్ళ ప్రపుల్‌నందు - భార్గవి
మోపర్తి ప్రత్యూషాదేవి - సందీప్ చౌదరి

కుమార్తె - అల్లుడు
కొసరాజు విజయలక్ష్మి (లేటు) - అర్జునరావు (లేటు)
మనుమడు, మనుమరాళ్ళు
కె.వి.శివరామకృష్ణ - సత్యవతి
కోనేరు కృష్ణమణి - సత్యనారాయణ
నాదెళ్ళ చంద్రబాను - వెంకట్రావు

కుమార్తె - అల్లుడు
దామినేని రాజ్యలక్ష్మి - వెంకటేశ్వరరావు
మనుమడు, మనుమరాళ్ళు
పరుచూరి పద్మజావాణి - సాయిబాబు (లేటు)
బొబ్బా ప్రమీలారాణి - సాయికృష్ణ ప్రసాద్
మూల్పూరి శ్రీలక్ష్మి - నరసింహారావు

కుమార్తె - అల్లుడు
పరుచూరి ఉమాదేవి - చిన్న కనకయ్య (లేటు)
మనుమడు, మనుమరాళ్ళు
పరుచూరి రవి - పద్మప్రియ
పరుచూరి సురేష్ - శ్రీ లేఖ

కుమార్తె - అల్లుడు
యార్లగడ్డ ఝాన్సీలక్ష్మి - వెంకటేశ్వరరావు లేటు)
మనుమడు, మనుమరాళ్ళు
గుల్లిపల్లి మధురిమ (US) - రమేష్ (US)
వేమూరి అరుణా చౌదరి - ఫణి కృష్ణ

మరియు ముని మనుమళ్ళు, ముని మనుమరాళ్ళు

పెద్దకర్మ : ది.17-07-2025 గురువారం చల్లపల్లి మండలం, పురిటిగడ్డలోని మా స్వగృహమునందు జరుపబడును.

జాబ్ మేళాలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఉద్యోగ ఉపాధి కేంద్రంగా బందరు

మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గతంలో నేషనల్ కాలేజీలో స్కిల్ డెవలపెంట్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో బందరులో ఒక్క జాబ్ మేళా కూడా జరగలేదన్నారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి బందరులో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు మచిలీపట్నం పోర్టు నుండి రవాణా కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. దీంతో ఇక్కడ పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటవుతాయని చెప్పారు. మచిలీపట్నం ఓడరేవు, మంగినపూడి బీచ్, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి పలు రకాల సదుపాయాలు ఉన్నందున రానున్న రోజుల్లో మచిలీపట్నానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాగే ఆంధ్ర జాతీయ కళాశాలకు పూర్వవైభవం రాబోతోందని, ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు, రీసెర్చ్ సెంటర్‌ను నెలకొల్పేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం కరగ్రహారంలో 46 ఎకరాల్లో నూతనంగా నిర్మించనున్న పోలీస్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ కారక్రమంలో హోం మంత్రి, డీజీపి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈజాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు 31 కంపెనీలు రావడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సి డాప్ జేడియం సుమలత, జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.విక్టర్ బాబు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా నైపుణ్యాల అభివద్ధి అధికారి నరేష్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ లలిత, మెప్మా పీడీ సాయిబాబు , మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.

637 మంది ఎంపిక

మెగా జాబ్ మేళాకు 2,329 మంది హాజరవగా, 637 మంది ఎంపికయ్యారు. సుమారు 334 మంది ఇప్పటికే షార్ట్ లిస్ట్ అయ్యారు. అత్యధికంగా గోదావరి కృష్ణా కోఆపరేటివ్ సొసైటీకి 285 మంది, ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ కంపెనీకి 253 మంది హాజరయ్యారు. సుమారు 30 కంపెనీల ప్రతినిధులు హాజరై ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఎంపికైన వారికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయ్‌మెంట్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

పోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం

మున్సిపల్ కార్మికుల సమ్మెలో కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా మొద్దునిద్రపోతున్న కూటమి ప్రభుత్వాన్ని 'పోరాటం' అనే అంకుశం ద్వారా మాత్రమే మేల్కొల్పాల్సిన అవసరం ఉందని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె బుధవారానికి 22 రోజుకు చేరింది. ఇంజినీరింగ్ కార్మికులతోపాటు వేలాది మంది పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టడంతో నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ పడకేసింది. ఎక్కడ చెత్త అక్కడే నిలిచిపోయింది. చెత్త, వ్యర్థాల తరలించే పరిస్థితి కష్టమయింది. ఆయా డివిజన్లలో పోటీ కార్మికులను ఏర్పాటు చేసినా...ఈ పనిని చేయలేమంటూ ఆ కార్మికులు కూడా విముఖత వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పారిశుధ్య కార్మికులు... ఇంజినీరింగ్ కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంత వరకు ముందుండి పోరాటం చేస్తామని పెద్దఎత్తున ఐక్యత వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం జరిగిన సమ్మెకు ఎపి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గురువారం నిర్వహించే 'డిఎంఎ' కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు స్టీఫెన్‌బాబు, టి తిరపతమ్మ, టి ప్రవీణ్, కిషోర్, దుర్గారావు, వెంకట్రావు, చిన్న, వి సాంబులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై ఉద్యమం ఉధృతం

మొదటి పేజీ తరువాయి)

అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగులకొట్టండని చెప్పిన కూటమి నేతలు...ఇప్పుడు వాటినే ఏర్పాటు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీతో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకుంటామని టిడిపి కూటమి నేతలు ప్రజలకు హామీ ఇచ్చారని, కానీ కూటమి ప్రభుత్వం కూడా అవే విధానాలను అమలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా వేదిక రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈనెల 17- 22 తేదీల మధ్య సదస్సులు నిర్వహించాలని, 23- 29 తేదీల మధ్య ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టాలని, జులై 30 – ఆగస్టు 4 తేదీల మధ్య వీధి సమావేశాలు, ప్రదర్శనలు, ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత నిర్వహణ నుంచి తప్పుకోవాలని చూస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యులకు అండగా స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమంలో ఎల్‌ఐసి ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బంది పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయకుండా చేపట్టే ఉద్యమంలో భాగంగా ప్రజా వేదిక రూపొందించిన తీర్మానాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు సమావేశంలో ప్రవేశపెట్టారు. సమావేశానికి హాజరైన వివిధ సంఘాల నాయకులు చేతులెత్తి మద్దతు తెలియజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, టైలర్స్ అసోసియేషన్ మచిలీపట్నం నగర అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు చీకటి రాజేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు, జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంఘం నాయకులు ఎం.పోలినాయుడు, ఐద్వా నాయకురాలు ఎం.పద్మావతి, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు కెవి గోపాలరావు మాట్లాడారు.

పబ్లిక్ నోటీసు

ICICI బ్యాంకు వారిచే ఐతగాని రాజశేఖర్ / శేషం జ్యోతికృష్ణ లకి జారీ చేయబడిన ఐ.డి. కార్డులు : 2505895/2506273, ది.5-7-2025న పోగొట్టుకోవటం జరిగినది. కావున ICICI బ్యాంకు కస్టమర్లకు తెలియ జేయటం ఏమనగా పైన తెలిపిన ఐ.డి. కార్డ్ నెంబర్లు కలిగిన అనధికార వ్యక్తికి ఎటువంటి చెల్లింపులు చెయ్యవద్దని మనవి. ఒకవేళ చెల్లింపులు జరిపినచో ICICI బ్యాంక్ ఎటువంటి బాధ్యత వహించదు.

తేది:16-7-2025

స్థలం:విజయవాడ.

ICICI బ్యాంక్ లిమిటెడ్

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT WARANGAL
O.P.NO 114 OF 2024

Berween;-
Nalla Ramesh & Others ..... Petitioner
And
Pendyam Raju & others ... Respondents

NOTICE

TO
1. Nallani Jankai Ramaiah S/o Venkateshwerlu, aged Major, Occu; Business, R/o Main Road Muppala Village, Chandarlapadu Mandal, NTR Krishna Dist., Andhra Pradesh**(Respondents No.2)**

Please take notice that the above 0.P., filed by the petitioner against you and others for grant of compensation on account of death of the deceased in Motor vehicle Accident and the said case is posted on 25-07-2025 for your appearance. There fore, you are hereby ordered to appear before the said Court on the above said date at 10-30 A.M., either in person or through an Advocate, Filing which the matter will be decided export.

// By Order of the Court //
CHOLLETI RAMA KRISHNA
Advocate Hanamkonda

గ్రామపంచాయతీ కార్యాలయం, గన్నవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 30/2025 **తేది : 16-7-2025**

గన్నవరం మండలం, గన్నవరం గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు ప్రజారోగ్య, నీటి సరఫరా సామాగ్రి సరఫరా చేయుట. ఈ క్రింది వివరించిన విధముగా (విడివిడిగా) ది. 19-7-2025వ తేదీ శనివారం మధ్యాహ్నం 12-00 గంల వరకు సీల్డు టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుదారు టెండరుతో పాటు పంచాయతీ నందు టెండరు డిపాజిట్ చెల్లించి పొందిన రశీదు టెండరుతో పాటు దాఖలు చేసి జతపరిచి సమర్పించవలెను. మిగిలిన విషయములు తెలుసుకొనుటకు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కావాల్సిన వారు	డిపాజిట్టు
1.	2025-26 సం॥ ప్రజారోగ్య సామాగ్రి సరఫరా చేయుట	--	రూ.1000 /-
2.	2025-26 సం॥ నీటి సరఫరా విడిభాగములు సామాగ్రి సరఫరా చేయుట	--	రూ.1000 /-
3.	2025-26 సం॥ ఎలక్ట్రికల్ విడి భాగములు సామాగ్రి సరఫరా చేయుట	--	రూ.1000 /-

గమనిక :-
1) పంచాయతీ నియమ నిబంధనలు అమలులో నిధుల సౌలభ్యమును బట్టి పేమెంటు చేయబడును.

సం॥ ఎస్.చెన్నకేశవరావు
పంచాయతీ కార్యదర్శి, గన్నవరం

ప్రకటన

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా కోర్టు
ఏలూరు, ప॥గో॥జిల్లా
I.A.No. 349/2025 in O.S.No. 24/2025

Between:
గోగినేని సహస్ర ...పిటీషనర్
మరియు
గోగినేని గోపాలరావు మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు

To:
రెస్పాండెంటు నెం.2: శ్రీమతి గోగినేని అనురాధ, భర్త: గోపాలరావు, స్త్రీ, వయస్సు: 64 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
రెస్పాండెంటు నెం.3: గోగినేని రత్నప్రసాద్, తండ్రి: గోపాలరావు, పురుషుడు, వయస్సు: 47 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
రెస్పాండెంటు నెం.4: గోగినేని లక్ష్మిప్రసాద్ అనే బాబి, తండ్రి: గోపాలరావు, పురుషుడు, వయస్సు: 45 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు గ్రంధములో మహారాజశ్రీ కోర్టు వారు రెస్పాండెంట్స్ R2 to R4 అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా I.A. నోటీసులు అమలుకు ఉత్తర్వులు జారి చేసినారు. గాన ఈ ప్రకటన ఇవ్వడమైనది. పై కోర్టు నందు తమరి హాజరు నిమిత్తం **ది. 24-07-2025 వ సం॥రం తేదీన** వాయిదాగా ఉన్నది. కావున రెస్పాండెంట్స్ 2 to 4 (R2 to R4) లు మీరు స్వయంగా గాని, లేని యెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీ సంజాయిషీ తెలుపుకోగలరు. లేని యడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Kurapati Prithvi Raj
Eluru Advocate, Eluru
Dt: 11-07-2025 Cell: 80198 26216

ప్రకటన

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా కోర్టు
ఏలూరు, ప॥గో॥జిల్లా
O.S.No. 24/2025

Between:
గోగినేని సహస్ర ...వాది
మరియు
గోగినేని గోపాలరావు మరియు వగైరాలు ...ప్రతివాదులు

To:
D-2: శ్రీమతి గోగినేని అనురాధ, భర్త: గోపాలరావు, స్త్రీ, వయస్సు: 64 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
D-3: ప్రతివాది నెం.3: గోగినేని రత్నప్రసాద్, తండ్రి: గోపాలరావు, పురుషుడు, వయస్సు: 47 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
D-4: ప్రతివాది నెం.4: గోగినేని లక్ష్మిప్రసాద్ అనే బాబి, తండ్రి: గోపాలరావు, పురుషుడు, వయస్సు: 45 సం॥లు, డోర్ నెం: 1-63, పురుషోత్తమపట్నం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు గ్రంధములో మహారాజశ్రీ కోర్టు వారు ప్రతివాదులు D2 to D4 అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా O.S.నోటీసులు అమలుకు ఉత్తర్వులు జారి చేసినారు. గాన ఈ ప్రకటన ఇవ్వడమైనది. పై కోర్టు నందు తమరి హాజరు నిమిత్తం **ది. 24-07-2025 వ సం॥రం తేదీన** వాయిదాగా ఉన్నది. కావున ప్రతివాదులు 2 to 4 (D2 to D4) లు మీరు స్వయంగా గాని, లేని యెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీ సంజాయిషీ తెలుపుకోగలరు. లేని యడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Kurapati Prithvi Raj
Eluru Advocate, Eluru
Dt: 11-07-2025 Cell: 80198 26216

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

I.A.No.971 / 2024
A.S.No. / 2024

పోతల సుధాకర్ రెడ్డి – పిటిషనరు
Vs
1. గోపవరం వెంకట లక్ష్మి
2. కర్రి వెంకట రామకృష్ణా రెడ్డి – రెస్పాండెంట్స్

నోటీసు

టు,
ఆర్2. **కర్రి వెంకట రామకృష్ణా రెడ్డి,**
తండ్రి **విష్ణు రెడ్డి,** కాపులపేట,
మూల ఉప్పరగూడెం, పెద్దలంక, కృష్ణా జిల్లా.

పై పిటిషనరు అప్పీలు దాఖలు చేయడంలో 42 రోజుల ఆలస్యాన్ని మన్నించమని కోరుచూ పిటిషను దాఖలు చేసినందున యిందు విషయమై ఆక్షేపణలు ఉన్న **2025 సంవత్సరం జూలై నెల 24వ తేదీ పగల 10.30 గంటలకు** స్వతహాగా గానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గానీ పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు అని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 24-07-2025

ఇట్లు
బత్తిన రామక్రిష్ణా రెడ్డి, ఎం.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, కోవూరు. సెల్: **94400 10799**

గ్రామ పంచాయితీ కార్యాలయం - గన్నవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.30/2025 **తేది. 16.07.2025**

గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥ నకు ప్రజారోగ్య, నీటి సరఫరా సామగ్రి సరఫరా చేయుట, ఈ క్రింది వివరించిన విధముగా విడివిడిగా ది. 19-07-2025వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.12-00ల వరకు సీల్డు టెండరు దార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుదారు టెండరుతో పాటు పంచాయతీ నందు టెండర్ డిపాజిట్ చెల్లించి పొందిన రశీదు టెండరుతో పాటు దాఖలు చేసి జతపరచి సమర్పించవలెను. మిగిలిన విషయములు తెలుసుకొనుటకు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

Sl No.	PARTICULARS	Quantity	Deposit
1.	Compactor Bins of Galvanised Steel, 4 wheeled Compactor bin of capacity Iteins 1100 Ltrs., (Suitable to lift with Bin Lifter of a Rear End Load Garbage Compactor). using standard make materials including enamel painting including cost, conveyance, labour charges, lettering, numbering, etc. excluding GST. **TECHNICAL SPECIFICATION OF COMPACTOR BINS WITH LID:** **CAPACITY:** The capacity shall be 1100 Ltrs. **BODY DESIGN:** The bins shall be fabricated using GI sheet of 2.5mm thickness. The top Frame shall be made of 30x30x4mm M.S. angular and side supporting angular with 30 x 30 x 4mm. Top door shall be made of 18gauze GI sheet .The bins shall be provided with heavy duty wheel bracket to avoid damage to the body during operations. Water drainage shall be provided at the bottom for easy cleaning. The bins shall have lifting trunnion made of metal rods for being lifted by bin lifters. MEASUREMENTS: Overall Height : 38inches (with out wheels) and 49inches (with wheels), Width Length (with Lift hocks) : 57 inches, Width Length (without Lift hocks) : 47inches Side Width: 38inches. **WHEELS:** The bins shall have 4 heavy duty wheels made of one piece fiber of 8inches dia x 2inches width and shall have swiveling trough 360 degrees.	30	5000/-
	TOTAL		

సం॥ ఎస్.చెన్నకేశవరావు, పంచాయతీ కార్యదర్శి, గన్నవరం

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
గురువారం 17 జులై 2025

స్మార్ట్‌మీటర్లను నిలిపివేయాలి

మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం: స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లంపల్లి ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరంలోని సిఐటియు కార్యాలయంలో స్మార్ట్ మీటర్లపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రూ అఫ్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు వెంటనే రద్దు చేయాలన్నారు. 2024-25 మధ్యకాలంలో వినియోగదారులకు నుండి అదనపు వసూలు చేసిన రూ. 277 కోట్లు వెంటనే తిరిగి చెల్లించాలని అన్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు పెడుతుంటే చంద్రబాబు నాయుడు గగ్గోలు పెట్టి, అధికారం ఇస్తే ఒక్క రూపాయి కూడా పెంచనని చెప్పి, ఇప్పుడు ప్రజలపై స్మార్ట్ మీటర్లు రూపంలో భారాలు వేయడానికి సిద్ధపడ్డారని విమర్శించారు. జగన్, చంద్రబాబు నాయుడు, మోడీకి దాసోహం అయ్యారని, మోడీ చెప్పినట్లుగా చంద్రబాబు ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఈ నెల 20న స్మార్ట్ మీటర్లపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి తాతబ్బాయి, ప్రజా సంఘాల నాయకులు అనుమోలు వెంకటేశ్వరావు, సిహెచ్.రాజేశ్వరరావు, సూరగని సాంబశివరావు, రామకృష్ణ, బాబావల్లి, బడుగు మరియదాసు, అవుటపల్లి సాంబయ్య, కట్టవరపు విజయరావు, కట్టవరపు మోహన్‌రావు, వెంగళ శివయ్య, నందం బసవేశ్వరావు, కట్టవరపు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం దళితవాడలో తిరివీధి మిషక్ అనారోగ్య కారణాల రీత్యా మరణించిన విషయం తెలుసుకొని బుధవారం పిఆర్ కె ఫౌండేషన్ ద్వారా రైస్ బ్యాగ్ లు నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు. పిఆర్‌కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఎస్‌సి నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, వనం నాగేశ్వరావు, వల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: మానేపల్లి టవర్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బ్యాంక్ మేనేజర్ కుటుంబాన్ని జనసేన వైసీపీ నేతలు పరామర్శించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బాధితులను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి, వైసిపి నాయకులు గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు. అదే విధంగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం కూడా బాధితులను పరామర్శించారు.

మోసం చేసిన ఉపాధ్యాయుడిని తొలగించాలి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలంలో కోట్లాది రూపాయల చీట్ల మోసానికి పాల్పడి సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాసరావును విద్యాశాఖ అధికారులు తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం బాధితులు విలేకరులతో మట్లాడుతూ గద్దె శ్రీనివాసరావు ప్రజల నుంచి లక్షలాది రూపాయలు చీటీల పేరుతో వసూలు చేసి దాదాపు సంవత్సరం పాటు అదృశ్యమయ్యారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో 2024 మార్చిలో విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. అయితే సుమారు రూ.9 కోట్ల మేర వందలాది మందికి నగదు చెల్లించాల్సి ఉండగా, ఎటువంటి డిసిప్లినరీ కమిటీ నివేదిక లేకుండానే శ్రీనివాసరావును తిరిగి విధుల్లోకి తీసుకోవడం పట్ల బాధితులు విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహం, అండదండలతోనే శ్రీనివాసరావు తిరిగి ఉద్యోగంలో చేరారని ఆరోపించారు. క్రమశిక్షణా చర్యల నివేదిక లేకుండా సస్పెన్షన్‌ను ఎలా ఎత్తివేస్తారని వారు ప్రశ్నించారు. ఈ

మాట్లాడుతున్న బాధితులు

విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు దృష్టికి తీసుకెళ్లామని, తక్షణమే గద్దె శ్రీనివాసరావును శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని కోరారు. డబ్బులు అడగడానికి వెళ్లిన బాధితులను శ్రీనివాసరావు భయపెడుతున్నారని వాపోయారు. ఈ సమావేశంలో దోనేపూడి అహోబలరావు, వడ్లమూడి ప్రసాదరావు, పోతన వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, తలసిల రంగారావు, గొరిపర్తి రాజేష్, కే.కేశవ తదితర బాధితులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు మండలంలోని కుమ్మమూరు, గరికపర్రు గ్రామాలలో బుధవారం కేంద్ర కమిటీ బందం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులు అందరికీ అందుతున్నాయా, అవకతవకలు జరిగాయా అనే అంశాలను ఆరా తీయడానికి బందం పర్యటించినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గహ నిర్మాణ పథకం, డ్వాక్రా మహిళల రుణాలు, రోడ్లు మంచినీటి పథకాలు, పాఠశాలలలో మధ్యాహ్నం భోజన పథకాలు, అంగనవాడి నిర్వహణ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో నిర్వహణ ఎలా ఉంది అని బృందం సభ్యులు తెలుసుకున్నారు. కుమ్మమూరు,గరికపర్రు గ్రామాల పంచాయతీల వద్ద సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కుమ్మమూరు సర్పంచి బొమ్మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గరికపర్రు సర్పంచి వీరంకి రమాదేవి, ఎంపీటీసీ నర్రా వెంకట అప్పారావు సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కేంద్ర కమిటీ సభ్యులు ప్రజల నుంచి వివరాలు సేకరించారు. జడ్పీ సీఈఓ కే. కన్నమ నాయుడు, డ్వామ పిడి శివప్రసాద్, హౌసింగ్ డిఇ శివప్రసాద్, పి ఆర్ డి ఈ సురేష్ బాబు,వి ఎల్ డి ఓ రాజేష్,ఎంపీడీవో రవికాంత్,ఈవోపీఆర్డి వెంకటేశ్వరమ్మ,ఆర్ బ్ల్యూఎస్ డీఈ సత్యనారాయణ, కార్యదర్శి బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి రాజీమార్గం రాజమార్గమని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి పేర్కొన్నారు. కక్షిదారుల మధ్య రాజీ కోసం మధ్యవర్తిత్వం నడిపే న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు ఆయా కోర్టుల ప్రాంగణంలో అందుబాటులో ఉంటారని కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు మధ్యవర్తిత్వం పై అవగాహన కోసం బుధవారం మచిలీపట్నం జిల్లా కోర్టు

ప్రాంగణం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదగా నిర్వహించిన ర్యాలీని కోర్టు ప్రాంగణంలో ప్రధాన్ న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రతి సమస్యను మధ్యవర్తి ద్వారా మధ్యవర్తిత్వం చేసుకొని సమస్యను పరిష్కరించుకోవడం అనేది మన దేశం మూలల్లోనే ఉన్నది అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి కష్ణాజిల్లా జగ్గయ్యపేట, నందిగామ ,విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం అవనిగడ్డ కోర్టుల పరిధిలోని ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల ను పరిష్కరించుకునేవారు తమ లాయర్లను సంప్రదించి సదరు కోర్టులకు అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. మధ్యవర్తిత్వం ప్రోగ్రాం 90 రోజులు నిర్వహిస్తున్నామని, మధ్యవర్తిత్వం ద్వారా కోర్టు లో కక్షిదారులు మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవచ్చని అన్నారు. జిల్లా న్యాయ

సేవాధికార సంస్థ చైర్మన్ జస్టిస్ శివరామకష్ణయ్య ఇతర న్యాయమూర్తులు న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. **మొవ్వ:** మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారానికి జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మొవ్వ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క బుధవారం పేర్కొన్నారు. దీనిలో భాగంగానే మొవ్వలో బైక్ ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానంలో నిరంతరం జరిగే మధ్యవర్తిత్వ కార్యక్రమంలో వివాహ సంబంధమైన వివాదాలు, ప్రమాద, చెక్ బౌన్స్, భూముల పంపకాలు తదితర కేసులు పరిష్కరించు కోవచ్చునని ఆమె సూచించారు. బైక్ ర్యాలీలో ఆమెతో పాటు న్యాయస్థాన పర్యవేక్షకురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని పులిగడ్డ చౌరస్తా వద్ద రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. బుధవారం ఉదయం పులిగడ్డ జాతీయ రహదారిలోని మోపిదేవి వైపు నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను రేపల్లె వైపు నుంచి వస్తున్న కోడిగుడ్ల లోడ్‌తో ఉన్న టాటా ఏసీ వాహనం ఎదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను హుటాహుటిన అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా అందులో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో మచిలీపట్నం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాస్టిక్‌ను వాడొద్దు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి దుకాణాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ నందు నమస్తే డే లో భాగముగా గ్రామ పంచాయితీ పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు. మరియు షాపులలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని పోస్టర్స్ అంటించడం జరిగినది ఎస్ఎస్‌జిలో భాగముగా పోస్టర్‌ని ముఖ్య కూడలిలో అంటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఏజెల్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సభ్యునిగా పరుచూరి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఎస్సీ ఎస్టీ చట్టం జిల్లా కమిటీ సభ్యునిగా చల్లపల్లి మండలం మంగళపురం గ్రామానికి చెందిన ప్రజా ప్రగతి సేవా సంఘం అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు వెంకటేశ్వరరావు ఎస్సీ ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ 1989 జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నియమితులు కాగా తనకు ఈ పదవికి సిఫారసు చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌ను బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంగళాపురం గ్రామ పెద్దలు కొర్రపాటి కోటేశ్వరరావు, కిలారు పూర్ణచంద్రరావు, ముక్కు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఫాగింగ్ మిషన్ల కొనుగోలు

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడప పురపాలక సంఘం పరిధిలోని కానూరు, పోరంకి, తాడిగడప, యనమలకుదురు గ్రామాలలో దోమల నివారణ కోసం మూడు ఆటోమోటివ్ ఫాగింగ్ మిషన్లు, మూడు ఆటోలు కొనుగోలు చేసినట్టు వాటికి 20 లక్షలు ఖర్చు అయినట్లు తాడిగడప మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆటోలను బుధవారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని న్యాయబద్ధంగా చేస్తున్న 4వ రోజు సమ్మె కొండపల్లి మున్సిపాలిటీ మచ్చుర్ పాయింట్ షెడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సెక్రటరీ జి సురేష్, ఉపాధ్యక్షులు దేవుళ్ళు, కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి యం వాసు, శ్రీను, అప్పలరాజు, డోమినిక్ రాజు పాల్గొన్నారు.

తిరువూరులో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కార్మికులు

నందిగామ : నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్లో చెవిలో పువ్వు చేతిలో చిప్ప పెట్టుకొని బుధవారం నిరసన తెలిపారు. నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నాలుగో వ రోజు సమ్మె ఉధృతం చేశారు. ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 4వ రోజు బుధవారం కొనసాగింది. ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పారిశుధ్య కార్మికులు కూడా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో పాల్గొన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్ సుప్రజతో కలిసి కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికుల సమస్య పరిష్కరించాలని సుప్రజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఆనందరావు, పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు సిహెచ్.నాగరాజు, మారిపోగు నాగరాజు, ఎం.సురేష్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు షేక్ బాజీ రఫీ, మోహన్ రావు, వాసు, నారాయణ, కందుల శ్రీనివాసరావు, పావని, సుజాత, వెంకటరవమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోటా రవికుమార్, రావెళ్ల శేషు, రైతు సంఘం మండల నాయకులు కె.వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాల్టీ మచ్చర్ పాయింట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

జగ్గయ్యపేటలో నిరసన తెలుపుతున్న కార్మికులు

నందిగామలో చెవిలో పువ్వుతో నిరసన తెలుపుతున్న కార్మికులు

దుర్వాసన వస్తున్న నీటిని చూపుతూ ఆందోళన చేస్తున్న స్థానికులు

రక్షిత మంచినీటిని సరఫరా చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : గత రెండు మాసాల నుంచి రంగు మారి, దుర్వాసనతో కూడిన నీటిని తాగుతున్నందున ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని, ఇప్పటికయినా నగరపాలక సంస్థ అధికారులు శుద్ధి చేసిన రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో వాంబేకాలనీ డి బ్లాక్‌లోని మహిళలు రంగుమారిన వాటర్ సీసాలు చూపిస్తూ బుధవారం నిరసన తెలిపారు. అనంతరం వాటర్ సెక్షన్ ఇన్‌చార్జిలు గోవిందు, వెంకటేశ్వర్ రెడ్డికి నాయకులు వినతిపత్రం అందజేశారు. రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని, అధికారుల అలసత్వం వీడాలని, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ స్థానిక మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బి.రమణారావు మాట్లాడుతూ సింగ్‌నగర్ వాంబేకాలనీ ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. గత రెండు మాసాల నుంచి రంగు మారిన నీటిని తాగుతున్నందున ప్రజలు పలురకాల అనారోగ్యాలకు గురౌతున్నారని అన్నారు. బోర్ వాటర్ ఇచ్చే సమయం ప్రజలకు తెలియదన్నారు. ఇప్పటికయినా లీకేజీలు అరికట్టి, రక్షిత మంచినీటిని సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలనిలేనట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్‌కె పీరు సాహేబ్, ఎస్ కె నిజాముద్దీన్, స్థానిక నాయకులు ఎల్ వెంకట్ ఎస్.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాను అంటగట్టడం సరికాదు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ ఏడాది వ్యవసాయ పనులు ముమ్మరమైన నేపథ్యంలో పంటలకు అవసరమైన పురుగుమందులు, ఎరువులు అవసరం కాగా, ఆయా రైతులు ప్రైవేట్, ప్రభుత్వ దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో సొసైటీలో యూరియాకు బస్తాలకు బదులు నానో యూరియా అనే పేరుతో లిక్విడ్ డబ్బాలను అంటగడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అవసరమైన సరుకు ఇవ్వకుండా అదనంగా వారికి ఇష్టమైన సరుకును రైతులకు ఇష్టం లేకుండా అంటగట్టడాన్ని తప్పు పట్టారు. ఈ విషయమై ప్రభుత్వం పరిశీలన చేసి, బలవంతంగా అంటగట్టే విధానాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితి మండలంలోని ఆయా సొసైటీల్లో జరుగుతుందని తెలిపారు. ఈ అంశంపై ప్రజాశక్తి కనుమూరు పిఎసిఎస్ సీఈఓ షేక్ ఉస్మాన్‌ను ఆరా తీయగా, రానున్న కాలంలో యూరియా కొరత ఏర్పడుతుందని, ప్యాకెట్ల రూపంలో ఇస్తే అనేక భారాలు అదనంగా పడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం నానో అనే పేరుతో ఉన్న యూరియా లిక్విడ్ లీటరు డబ్బా ఇవ్వడం వల్ల అనేక వ్యయ ప్రయాసలు రైతుకు తగ్గుతాయని తెలిపారు, రైతుకు సులభతరంగా ఉంటుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతుకు పరిచయం చేస్తున్నట్లు వివరించారు.

పర్సన్ ఇన్చార్జులకు శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు (ఆప్కాబ్) ఆధ్వర్యంలో ఆప్కాబ్, రాష్ట్రంలోని 13 జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకుల (డిసిసిబి) నూతనంగా నియమితులైన పర్సన్ ఇన్చార్జి (పిఐసి)ల కోసం మూడు రోజుల కో-ఆపరేటివ్ సెక్టార్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, లీడర్షిప్ కార్యక్రమం ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నాబార్డ్ అనుబంధ సంస్థ అయిన బిఐఆర్‌డిలో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. తొలి రోజు బుధవారం సెషన్లలో నాయకత్వం, పాలన సామర్థ్యం, బోర్డు, కమిటీల బాధ్యతలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. తరువాత ప్రతినిధులు లక్నోలోని ప్రముఖ చేపల జన్యుపరిశోధనా కేంద్రాన్ని సందర్శించి మత్స్యపార్యంలో తాజా శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పొందారు. అనంతరం అయోధ్య డిసిసిబిని సందర్శించి ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ ప్రోగ్రాం ద్వారా పాలకులు వ్యవసాయ సహకార రంగంలోని ఆధునికతను అర్థం చేసుకొని తమ బ్యాంకుల సేవల్లో వాటిని ఎలా వినియోగించాలో స్పష్టత పొందుతున్నారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి - జి.కొండూరు : మండలంలోని చెవుటూరు గ్రామంలోని లొద్ది ప్రాంతంలో గత పది రోజులుగా పంచాయతీ కుళాయిలు రావడంలేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఇంట్లోని కనీస అవసరాలకు కూడా నీళ్లు లేవని వాపోయారు. స్నానానికి ఇంట్లో అవసరాలకు కృష్ణా వాటర్ లేదా మినరల్ వాటర్ కొనుగోలు చేసి కనీస అవసరాలు తీర్చుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఏ ఇంట్లో చూసినా ఖాళీ తొట్టెలు డ్రమ్ములు దర్శనమిస్తున్నాయి. మంగళవారం ఓ ఇంటి నిర్మాణానికి వాటర్ ట్యాంక్ వస్తే... మహిళలందరూ ఆ టాంకర్ వద్దకు చేరుకొని నీళ్లు కావాలంటూ బ్రతిమాలి తీసుకున్నామని స్థానిక మహిళలు చెబుతున్నారు. గర్భిణీలు, వృద్ధుల బాధ అయితే వర్ణనాతీతం. ఇండ్లలోని మగవారు బయట పనులకు వెళ్లినప్పుడు మళ్లీ వారు తిరిగి వచ్చేంతవరకు చుక్కనీరు తెచ్చే నాథుడు లేక విలవిలలాడుతున్నారు. ద్విచక్ర వాహనాలు ఉన్నవార్లు బయట ఏరియా నుండి నీళ్లు తీసుకువస్తున్నారు. ఇక వాహనాలు లేని వారి పరిస్థితి చాలా దారుణం. మనం గ్రామంలో ఉన్నామా లేదా ఎడారిలో ఉన్నామా అనే పరిస్థితి ఈ ఏరియాలో చోటుచేసుకుంది. 50 కుటుంబాలకు పైగా ఈ ఏరియాలో నివాసం ఉంటున్నారు. సుమారు పది సంవత్సరాల క్రితం ఈ(లొద్ది) కాలనీ ఏర్పడింది. గత కొన్ని రోజులు క్రితం నుండి నీళ్లు రాకపోవడంతో పిల్లలను కూడా స్కూలుకి పంపించలేని పరిస్థితి ఏర్పడిందని మహిళలు అంటున్నారు. ఎన్ని సార్లు అధికారులకు నాయకులకు చెప్పిన... ఫలితం లేదని బుధవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసనకు దిగారు. వెంటనే ఉన్న తాధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలంటూ నీటి సమస్యను వెంటనే తీర్చాలంటూ నినాదాలు చేశారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

మునెమ్మ
స్థానిక వృద్ధురాలు :
'నేను అనారోగ్యం కారణంగా ఎటు వెళ్లలేని పరిస్థితి. కనీస అవసరాలు కూడా నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నాను. చేతి పంపు నీరు కూడా రావడం లేదు.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ తూర్పు సిటీ 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్, గాంధీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్ ఇవ్వాలని, పైపులైను బాగు చేసి మంచినీరు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు యన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీ కాలనీ పరిసర ప్రాంతాలలో మంచినీరు సరిగ్గా రాక సన్నద్ధార వస్తు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 20 నుంచి 30 కుటుంబాలకు ఒకే కుళాయి ఉండడంతో పంపులు వదిలినప్పుడు సరిగ్గా సరఫరా లేకపోవడంతో కొట్లాటలు, గొడవలు జరుగుతున్నాయి పరిశుభ్రంగా రావటం లేదు మంచినీటి పైపులైన్ సరిగ్గా లేకపోవడంతో మురికి నీరు కలర్ మారి తుప్పు పట్టిన నీరు, నాచు, పెచ్చు కట్టినట్లు వస్తున్నాయి. వాడుకోవడానికి, తాగడానికి కూడా పనికిరాకుండా పోతున్నాయి. ఈ నీరు త్రాగలేక బయట నుంచి మినరల్ వాటర్ కొనుక్కొని వాటిపై ఆధారపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్లు ఇవ్వాలి, పైపులైన్లు బాగు చేసి త్రాగునీరును అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు జీకే ప్రసాద్, నాగబాబు, నాగమల్లేశ్వరరావు, ఆశ శాంతి పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ కాలేజ్ రిటైర్డ్ పీడీ మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని కాకానినగర్‌కు చెందిన ఎస్‌జిఎస్ కళాశాల రిటైర్డ్ పి.డి శొంఠి వెంకటేశ్వరరావు మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ వారి గృహానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఈ సందర్భంగా శొంఠి వెంకటేశ్వరరావు విద్యారంగంలో చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు.

వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా దర్శనాల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరావు నేతృత్వంలో వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శిగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన దర్శనాల వెంకట రమణ నియమితులు య్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, ఉదయభాను పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (ఫిజిక్స్) భౌతిక శాస్త్రాన్ని విద్యార్థులకు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ అవసరమని కళాశాల ప్రిన్సిపల్ కె.అనురాధ తెలిపారు. భౌతిక శాస్త్రంలో 50శాతం మార్కులు పైబడి ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నేరుగా అభ్యర్థి అర్జీని కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. 21 సోమవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ, డెమో క్లాసులు జరుగుతాయని, తగిన అర్హత పత్రాలతో హాజరుకావాలని అనురాధ కోరారు.

రైతులంతా బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించేందుకు ముమ్మరంగా కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలుపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రకతి వైపరీత్యాలు సంభవిస్తే పంటలు నష్టపోకుండా రైతులు ఖరీఫ్ సీజన్లో ముందుగానే పంటల బీమా చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. గత సంవత్సరం బుడమేరు వరదల వలన జిల్లాలో చాలా పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు.జిల్లాలో వరి పంటను గ్రామం ఒక బీమా యూనిట్ గా పసుపు పంటను జిల్లా ఒక బీమా యూనిటీగా దిగుబడి ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు.జిల్లాలో టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

వారు బీమా అమలు ఏజెన్సీగా ఉందన్నారు.వరి పంటకు ఎకరాకు 830 రూపాయలు, పసుపు పంటకు ఎకరాకు 1100 రూపాయలు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. వరి పంటకు వచ్చే ఆగస్టు మాసం 15 వ తేదీ వరకు చివరి గడువు ఉందని, పసుపు పంటకు అయితే ఈనెల 31వ తేదీ వరకు మాత్రమే ప్రీమియం చెల్లింపు చివరి గడువు విధించబడిందన్నారు. జిల్లాలో పంట రుణాలు పొందుతున్న రైతులందరి నుండి పంట బీమా ప్రీమియం వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట రుణాలు తీసుకోని రైతులను వ్యవసాయ శాఖ అధికారులు చైతన్యపరిచి బీమా ప్రీమియం చెల్లింపు జరిగేలా తగిన చొరవ చూపాలన్నారు. బ్యాంకులలో గాని, మీసేవ కేంద్రాల్లో గాని, జాతీయ పంట బీమా పోర్టల్ లో గాని ,గ్రామ సచివాలయాల్లో గాని, తపాలా కార్యాలయాల్లో గాని బీమా ప్రీమియం చెల్లించవచ్చన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై వ్యవసాయ శాఖ, టాటా బీమా కంపెనీ సంయుక్తంగా రూపొందించిన కరపత్రాలను, గోడపత్రాల స్టిక్కర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, జలవనరుల శాఖ ఎస్ ఈ ఆర్ మోహన్ రావు, గణాంక అధికారి పద్మజ, కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మంజువాణి, అభ్యుదయ రైతులు అశోక్ కుమార్, టాటా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

4,200 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారంతో ముగిసింది. బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అనుబంధ విద్యాలయాలైన శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, ఫార్మసీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సుమారు 4200 మందికి పరీక్షలు నిర్వహించారు. 20 మందికి శుక్ల, రెటీనా సంబంధిత సమస్యలు, మరో 20 మందిని లాసిక్ ఆపరేషన్లకు గుర్తించి శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం సిఫార్సు చేసినట్లు శంకర కంటి ఆసుపత్రి పిఆర్ఓ పుసులూరి కాళీ ప్రసాద్ తెలిపారు.

సహకార సంఘం అధ్యక్షునిగా పరమేష్

ప్రజాశక్తి-కంకిపాడు: పోరంకి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ఎంపికైన మంచినేని పరమేష్, డైరెక్టర్లుగా జరుగు రాజా, పోసుబోయిన రవిలకు పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ సహకారం కావాలన్న అందుబాటులో ఉంటానని, నూతన పాలకవర్గానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనమోలు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఖాళీ కుర్చీలతో సచివాలయాలు దర్శనం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ప్రభుత్వ అధీనంలో పనిచేసే శాఖల్లో సచివాలయ ఉద్యోగులు జాబ్ చార్ట్, విధివిధానాలపై వారికే స్పష్టత లేకపోవడంతో ఎక్కడ చూసినా ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయి. పని వేళల్లో కూడా ఎవరూ లేరేంటి అని అడిగితే సర్వేలు పని మీద ఫీల్డ్ వర్క్ కోసం బయటకు వెళ్లారని ఉన్న సిబ్బంది సమాధానం చెబుతున్నారు. మచిలీపట్నం పదో డివిజన్ సుకర్లాబాద్ సచివాలయ సిబ్బంది మొత్తం ఉద్యోగులలో ఇద్దరు మహిళ ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వర్తిస్తూ కనిపించారు. మిగతా ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంతో సచివాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. డివిజన్ లోని ప్రజలు ఏదో ఒక సమయంలో పని నిమిత్తం సచివాలయంకు వస్తారు. ప్రజలు పనులపై వచ్చిన సమయంలో సంబంధిత సిబ్బంది లేకపోవడంతో వెనుతిరిగి వెళుతున్నారు. ఉద్యోగ సమయంలో మధ్యాహ్నం భోజన సమయం మినహాయించి డివిజన్ ప్రజలకు సాయంత్రం ఐదు గంటల వరకు

ఉద్యోగులు అందుబాటులో ఉండాలి. కానీ పదో డివిజన్ సచివాలయం ఉద్యోగులు కొంతమంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం పది మంది సచివాలయ ఉద్యోగ సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా ఇటీవల ఏడుగురు ఉద్యోగులు మాత్రమే బదిలీపై వచ్చారు. వీరిలో ఇద్దరు మాత్రమే ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూ కనిపించారు. మిగతావారు లేక ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిచ్చాయి. మున్సిపల్ కమిషనర్ బాపిరాజు సచివాలయ ఉద్యోగులపై దృష్టి సారించి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొండలమ్మను దర్శించుకున్న కొనకళ్ల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామములోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు బుధవారం దర్శనం చేసుకున్నారు. అయినను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కార్యనిర్వాహణాధికారి వారిని శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదం అందజేశారు.

పొట్లూరి భాస్కరరావుకు ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : ఎన్టిఆర్ స్టేడియం నిర్మాణం నుండి ఫౌండర్గా స్టేడియం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించిన పొట్లూరి భాస్కరరావు కృషిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుని స్టేడియం మరింత అభివృద్ధి చెందేలా చూడాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో ఇటీవల మృతిచెందిన పొట్లూరి భాస్కరరావుకు స్టేడియం కమిటీ అధ్వర్యలో ఏర్పాటు చేసిన సంతాపం సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్టేటియం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన భాస్కరరావు అశయాలను నిలబెట్టలంటే క్రీడాలను ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్తా కార్యదర్శి

కిలారపు రంగప్రసాద్, కమిటి సభ్యులు మాగంటి వీరబద్రరావు, కోంగటి అంజనేయులు, పిన్నమనేని సాంబశివరావు, భాస్కరరావు కుమారుడు పొట్లూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడివాడ : ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐల్లో మొదట విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్, ప్రిన్సిపల్ ఓ.మంజులాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ.ఏపీ.జీవోవి.ఇన్లో దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోగా డౌన్లోడ్ చేసుకుని పూర్తిచేసి ఈనెల 22వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. సందేహాలను నివృత్తి కోసం గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని హెల్ప్ డెస్కని సంప్రదించాలని, 08674-295953, 8297574757, 9346118232 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో ఏ తప్పు రాకుండా చూసుకోవాలని కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని తెలిపారు.

కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. మండల పరిధి లోని మంగళాపురంలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం గట్లపై చల్లుకునేందుకు నూరు శాతం రాయితీపై కంది విత్తనాలను రైతులకు బుధవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం గట్లపై విత్తనాలు చల్లుకునేందుకు నాలుగు గంటల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్, పట్టాదారు పుస్తకం నకలతో ఆయా రైతు కేంద్రాలలో సంప్రదించాలని కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి మురళీకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచు నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి, పరుచూరి కమలాకర్ రావుతదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి : రాము

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రాము

ప్రజాశక్తి-నందివాడ

ప్రజల సమస్యలను పరిష్కరించడం పై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేసేలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. మండల కేంద్రమైన నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల సమస్యలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులకు సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ దష్టిలో ఉంచుకొని రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకొని సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, మరియు అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవి,మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, ఎండిఓ మల్లీశ్వరి, తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

కాచవరం సప్లై ఛానల్, కాల్వల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో రైతులకు సాగునీరు అందించడంలో కీలకమైన కాచవరం సప్లై ఛానల్ డివైడింగ్ డ్యాం, తక్కెళ్ళపాడు ఎత్తిపోతల పథకం, షేర్ మహ్మద్ పేట చెరువుకు వచ్చే మెయిన్ కాలువ, జగ్గయ్యపేట ఎగ్ర కాల్వలను స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. అధికారులు, రైతులతో కలిసి బుధవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ 'రైతుల పంటలకు జలవనరుల కొరత రాకూడదనే దృక్పథంతో అన్ని అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. రైతులకు సాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరుసగా వర్షాలు వచ్చినా, లేదా ఎండాకాలం అయినా పంటలు ఎండిపోకుండా రైతులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. పథకాన్ని పరిశీలించిన తర్వాత ఆయన అధికారులు, రైతులతో సమావేశమై సమస్యలను పరిష్కరించడానికి ప్రణాళికలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో కనూరి కిషోర్, గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, యానాల గోపీచంద్, గింజుపల్లి కృష్ణ, దొండపాటి రాజేష్, షేక్ సుభాని, షేక్ నాగుల్ మీర, వస్త్రం, నాగయ్య, రైతులు, రైతు సంఘం నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

తిరువూరులోని దుకాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం - విస్సన్నపేట ఎరువుల దుకాణంలో...

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని రెండు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ బృందం బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. జివిఎల్ రవీంద్రబాబు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో 109.673 టన్నుల సామర్థ్యం గల రూ. 25,44,990 విలువ గల సరుకును, నాళ్ల గాంధీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో 29.300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రూ.7,62,550 విలువ గల సరుకు అమ్మకాలను తాత్కాలిక నిలుపుదల చేసినట్లు ఎడిఎ హనుమంతరావు తెలిపారు. రెండు రోజుల్లో ఆ సరుకును స్టాక్ రిజిస్టర్‌లో అప్డేట్ చేసి, సోర్స్ సర్టిఫికెట్ లైసెన్స్‌లో అమెండ్మెంట్ చేయించుకుని అమ్మకాలు చేసుకోవాలని సంబంధిత డీలర్లకు తెలిపామన్నారు. ఎరువులు అమ్మే ప్రతి డీలర్ తప్పని సరిగా బిల్ బుక్ ఫారం ఎం, స్టాక్ రిజిస్టర్ ఫారం ఎన్‌లో నమోదు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని, బిల్లు లేకుండా అమ్మకాలు జరిపినా, స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయకపోయినా, ఎంఆర్‌పి ధర కన్నా ఎక్కువకు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీలో తిరువూరు ఎడిఎ రంగారావు, ఎఓ పి.పద్మ, టెక్నికల్ ఎఓ టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు. **విస్సన్నపేట :** వ్యవసాయ శాఖ కమిషనరేట్ మంగళగిరి కార్యాలయ సిబ్బంది ఎడిఎఆర్ శశిధర్ రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్మెంట్ ఏలూరు సిఐ సిహెచ్.రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో విస్సన్నపేట మండలంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం దుకాణాల్లోని కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. '0' ఫామ్స్ లేని ఎరువులు 135.1ఎంటిఎస్ విలువ 31.20 లక్షలు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని పురుగుమందులు 240 లీటర్లు విలువ 1.19 లక్షల అమ్మకాలు తాత్కాలికంగా నిలిపేశారు. బయో స్టిములెంట్స్ 352.28 లీటర్లు విలువ 3.72 లక్షల అమ్మకాలను పూర్తిగా నిలిపేశారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శశికళ రెడ్డి రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు ఏఈఓ ఉషారాణి పవన్ కుమార్, విఎఎ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నందిగామ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు బుధవారం ధర్నా చేశారు. విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని, డిగ్రీ ఆఫ్లైన్ అడ్మిషన్ కొనసాగించాలని, స్కూల్ విలీనం ఆపాలని, ప్రభుత్వ పాఠశాలలుగా, జూనియర్ కళాశాలలో ఎక్కడ సమస్యలు అక్కడే- ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. నందిగామ కె.వి.ఆర్ ఎయిడెడ్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న తల్లికి వందనం, విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక, ఇవ్వాలని డిమాండ్ చేశారు. 9,10వ తరగతి చదువుతున్న బాలికలకు సైకిలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎం.ఈ.ఓ , డి.వై.ఈ.ఓ పోస్టులు భర్తీ చేయాలని,ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టు వర్కర్స్, పోస్ట్ లు భర్తీ చేయాలి.ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ హాస్టల్ లో విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ మండల నాయకులు షేక్ కాజు, నరసింహ, అభిషేక్, అశోక్, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పంట రుణాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : ఏర్వేర్ ఖాతా నంబర్లు ఉండటంతో బ్యాంక్ అధికారులు తమ భూములకు పంట రుణాలు ఇవ్వటం లేదని తిరువూరు మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన పేద మహిళా రైతులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ ఉదయ్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం తమకు 50 సెంట్లు చొప్పున సీలింగ్ భూములను పంచి పట్టా, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిందని, వీటి ద్వారా ప్రభుత్వ ఇచ్చే పంట రాయితీలను, బ్యాంక్ లో రుణాలు కూడా తమకు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం రుణాలకోసం బ్యాంకుల వద్దకు వెళ్తే పట్టాదారు పాస్ పుస్తకంలో ఒక ఖాతా నంబర్, ఆన్‌లైన్ 1బిలో మరొక ఖాతా నంబర్ ఉందని, ఏర్వేర్ నెంబర్ ఉంటేనే రుణాలు ఇస్తామని చెబుతున్నారని, దయచేసి ఆన్ లైన్ 1బిలో, పాస్ పుస్తకంలో ఒకే ఖాతా నంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మహిళా పేద రైతులు తహశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పలువురు బాధితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.3,53,857 ల విలువైన చెక్కులను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందజేశారు. బుధవారం పట్టణానికి చెందిన పలు కుటుంబాలకు చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, న్యాయవాదులు

పోలీసులు, న్యాయవాదుల ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయ మూర్తి ఏ సింధూర ఆధ్వర్యంలో న్యాయవాదులు, పోలీసులు బుధవారం పట్టణంలో బైక్ ర్యా లీ నిర్వహించారు. సివిల్ కేసులను, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను మధ్యవర్తుల ద్వారా రాజీ చేసుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కోర్టు ఆవరణలో మాట్లాడుతూ క్షణికావేశంతో ఒకరినొకరు దాడులు చేసుకుని కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, సొమ్మును వృథా చేసుకుంటున్నారని చెప్పారు. వాటిని నుండి బయట పడేందుకు సర్వోన్నత న్యాయ స్థానం రాజీమార్గాన్ని మధ్యవర్తుల ద్వారా కక్షి దారులకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల వెంకటరెడ్డి, ఎస్ఎ లక్ష్మి, న్యాయ వాదులు మొగుపర్తి సత్యం, కోట జమలయ్య, పరిశే రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని టైలర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - వత్సవాయి : అప్పుల బాధ తాళలేక టైలరు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన ముచ్చింతల గ్రామంలో చోటుచేసుకుంది. పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎమ్మెస్ కె.అర్జున్ తెలిపిన సమాచారం మేరకు ముచ్చింతల గ్రామానికి చెందిన బొమ్మ బోయిన సీతయ్య (44) వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన నాగలక్ష్మితో సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. సీతయ్య టైలరింగ్ చేస్తూ ముచ్చింతల గ్రామంలో ఉంటున్నాడు. అప్పులు చేయటంతో నాగలక్ష్మి పుట్టింటికి వెళ్ళిపోయింది. ఈ నేపథ్యంలో సీతయ్య మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - మైలవరం : ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా మైలవరం ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యు.గురునాథం మాట్లాడుతూ జులై 15న ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు గెలిచిన వారికి బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వొకేషనల్ టీచర్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎం.చెన్నారావు, ఎలక్ట్రానిక్స్ సిహెచ్.ఆషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. పట్టణానికి చెందిన యూనియన్ సభ్యుడు గంధం కొండలు ఇటీవల మృతిచెందాడు. ఆ రెండో రోజు గంధం కొండలు ఇంటిలోని గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకొని ఇంట్లోని ఫ్రిడ్జ్, బీరువా మొదలైన వస్తువులు అగ్నికి ఆహుతై కుటుంబం ఆర్థికంగా నష్టపోయింది. విషయం తెలుసుకున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యుల వద్ద నుండి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలను బుధవారం గంధం కొండలు కుటుంబ సభ్యులను పరామర్శించి సేకరించిన నగదు రూ.25 వేలు, ఒక క్వింటా బియ్యం అందించారు. డ్రిల్లింగ్ కాజా 5 వేల రూపాయల నగదు, 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్, కార్యదర్శి వేముల శ్రీను, చిట్యాల మల్లయ్య, డ్రిల్లింగ్ కాజా, చెక్కు నాగేశ్వరరావు, నాగరాజు, పర్వతం భాస్కర్, వీర్ల శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : అభివృద్ధిలో సహ సహకారాలు ఉంటాయని పిఆర్‌టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు గడ్డం నారాయణరావు అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్.డబ్ల్యు) సుబ్బాయిగూడెం పాఠశాల అభివృద్ధికి పిఆర్‌టియు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణరావు రూ.10వేలు విరాళంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పగడం సుధాకరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిలారు.సుధారాణికి అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తన సహాయం ఎప్పుడూ ఉంటుందని నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కొత్తా జ్యోతి, మద్ది ప్రభాకర్, సిహెచ్.కవిత తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాటలను ఆదర్శంగా తీసుకొని తమ గ్రామ అభివృద్ధికి సహకరించిన సచివాలయ సిబ్బందికి మూలపాడు గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మండల పరిధి మూలపాడు గ్రామంలో విధి నిర్వహణలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని బదిలీపై వెళ తున్న సచివాలయ సిబ్బందిని మూలపాడు గ్రామ ప్రజల తరపున శాలువా, మొమెంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల ఐటీడీపీ అధ్యక్షులు మూర కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సేవలను, వరద సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి మాకాని వెంకాయమ్మ, ఇబ్రహీంపట్నం మండల తెలుగు రైతు అధ్యక్షుడు జొన్నలగడ్డ సురేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ అధికారులకు సత్కారం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ సుశీలదేవి ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా మైలవరం మండలం, కైకలూరు మండలానికి బదిలీ అయిన వీర్వోలు శ్రీనివాసరావు, జానీ సాహెబ్, ధనలక్ష్మి, నీలయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, సీనియర్ సహాయకులు రవికాంత్, జూనియర్ సహాయకులు వెంకటేష్, వి.ఆర్.ఓలు, గ్రామ సర్వేయర్, విఆర్ఎలు పాల్గొన్నారు.

క్లాప్‌మిత్ర సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం జుజ్జూరు గ్రామ పంచాయితీలో నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ సానిటేషన్ ఎకోసిస్టం 'కార్యక్రమంలో పారిశుద్ధ్య క్లాప్ మిత్రా సిబ్బందికి సన్మానం నిర్వహించారు. ఈ నమస్తే పథకం అనేది వ్యర్థాలను సేకరించే క్లాప్ మిత్రాలకు వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, ఆర్థిక సామాజిక భద్రత ప్రయోజనాలు, నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారికి సాధికారత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామావతు కోటి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.రాజు డిప్యూటీ ఎంపిడిఓ సిహెచ్.శేఖర్, పంచాయతీ కార్యదర్శి షేక్ మీర్జావలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివద్ధి కార్యక్రమాలు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలోని 6, 7 వార్డుల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

అవనిగడ్డ: మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పెన్షన్లు తల్లికి వందనం అందరికీ అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి అభివృద్ధి గురించి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పులిగోరు రాజేంద్ర, బీసీ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గుడివాక శివరావు, చంద్ర నరసింహారావు, అడపా వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు మండలం పోలవరం గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోతన స్వామి, కారుపర్తి మల్లి, పిచ్చుక విజయ్, గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, కారుపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్ (గన్నవరం): కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి 47,456 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివద్ధి పథకాలతో రూపొందించిన కరపత్రాలను, గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం రూ. 17 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును, రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ. 20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, కొండేటి నాగరాజు పాల్గొన్నారు.



రైతులకు మేలు జరిగేలా చూడాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మేలు జరిగేలా వ్యవహరించాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సూచించారు. ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని)తో సహా 15 మంది డైరెక్టర్లు మచిలీపట్నం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో బుధవారం మంత్రి కొల్లు రవీంద్ర ను మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా మంత్రి వారిని అభినందిస్తూ ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా ,సకాలంలో అందే విధంగా వ్యవహరించాలని కోరారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని కొల్లూరుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించబడింది. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు(కుటుంబయ్య), బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచాలి : సిపిఎం

ప్రజాశక్తి - తాడేపల్లి

మున్సిపల్ కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా తాడేపల్లిలో బుధవారం సమ్మె విజయవంతమైంది. మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు జరిగిన సభకు సిఐటియు తాడేపల్లి నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖపట్నంలో యోగా పేరుతో ఒక పూట కార్యక్రమానికి రూ.350 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం ఇది ఎవరి సొమ్మని ప్రశ్నించారు. రెక్కలు ముక్కలు చేసుకొని పట్టణాలు, పల్లెలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచమంటే డబ్బులు లేవనటం సిగ్గుగా అనిపించడం లేదా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. కార్మికులతో ఒప్పందం చేసుకోవటానికి డబ్బులు లేవంటున్న సీఎం కోట్ల రూపాయలు అనవసర ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం పథకంతో పాటు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా మున్సిపల్ కార్మికుల జీతాలు ఎందుకు పెంచరని ప్రశ్నించారు. జీతాలు పెంచమని అడిగితే, నిలదీస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరిస్తారా అని మండిపడ్డారు. కార్మికులపై వేధింపులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేర్ని నాని వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత మాట్లాడుతూ రౌడీ రాజకీయాలు చేసి ప్రజలను భయభ్రాంతులను గురి చేద్దామని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి పద్మజ, లంకి శెట్టి నీరజ, మైనేని ఇందిరా, యార్లగడ్డ సుచిత్ర, వసంతకుమారి, కొల్లి రమ్య, లతీఫ్ ఫున్నిస్సా, సుంకర లక్ష్మి, వాలిశెట్టి హేమావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధి అవకాశాల కోసం విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రజినీకుమారి తెలిపారు. వ్యవహారిక విద్యపై ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రుక్మిణి నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యా ప్రాముఖ్యతతోపాటు చేతి పనులకు కూడా సమానమైన ప్రాధాన్యత ఉండాలని వివరించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మోడళ్ల ప్రదర్శనతో పాటు, చిన్న ఉపన్యాసాలు, నైపుణ్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రూ.70 వేలు మాయం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడుకు చెందిన కొల్లిపర రాంబాబు ఫోన్‌కు వచ్చిన లింక్‌ను ఓపెన్ చేయడంతో 70 వేలు డబ్బులు తన ఖాతా నుంచి మాయమయ్యాయి. వాట్సాప్‌లో RTO e-challan book. apk పేరుతో వచ్చిన పిడిఎఫ్ లింక్‌ను ఓపెన్ చేయగానే నగదు కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే బాధితుడు బ్యాంకు అధికారులకు సమాచారం అందించినా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో జరిగిన సైబర్ నేరంపై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయనున్నట్లు రాంబాబు తెలిపారు.

ప్రజాదర్బార్‌కు తరలివచ్చిన ప్రజలు

ప్రజాశక్తి - తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌కు ప్రజలు తరలి వచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అతాగే వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో 19 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్‌ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. కృష్ణా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అనేక సమస్యలను మంత్రి దృష్టి ప్రజలు తీసుకొచ్చారు. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పంటల బీమాపై దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో కేవలం 46 మంది రైతులు మాత్రమే పంటల బీమా చేసుకోవడం చాలా ఆశ్చర్యం గా ఉందని ఇందులో పంటల బీమాపై రైతులకు సమాచారం లోపం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై ప్రత్యేక దష్టిసారించి పంటలు వేసిన రైతులందరి చేత భీమా చెల్లించేలా అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా కష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉందన్నారు.జిల్లాలో కురిసే వర్షాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక ,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసినప్పుడు కష్ణా నదికి వరదలు వచ్చి వరద నీరు సముద్రానికి వెళ్లాలంటే జిల్లా మీదుగానే ప్రవహించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు పంటలన్నీ మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరదలు వచ్చి పంటలు మునిగితే పంటల బీమానే రైతులను ఆదుకుంటుందన్నారు. వంట నష్టం వచ్చినప్పుడు రైతులు బాధపడే కంటే ముందుగానే జాగ్రత్తపడి బీమా చెల్లించడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. గత ఏడాది సంభవించిన బుడమేరు వరదలను గుర్తు చేస్తూ రైతులు మేల్కొనేలా బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, సహాయకులు జాగతి పరచాలన్నారు. బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు వారి పరిధిలోని బ్యాంక్ శాఖల మేనేజర్లు, టాటా బీమా కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రుణాలు పొందుతున్న రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా ఉందనే విషయం తెలియజేసి వారు పంటల బీమా ప్రీమియం చెల్లించేలా చొరవ చూపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి,పలువురు బ్యాంకు మేనేజర్లు, ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ సిబిఎస్‌ఇ విద్యార్థులు

ప్రజాశక్తి- నందిగామ : ఈనెల విజయవాడలో మున్సిపల్ సిమ్మింగ్ పూల్‌లో జరిగిన జిల్లా సిమ్మింగ్ సెలక్షన్స్‌లో నందిగామ కు చెందిన కాకతీయ సిబిఎస్ఇ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలను ఈ నెల 19, 20 తేదీల్లో 10 జూనియర్ అండ్ సబ్ జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్ పోటీలను స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రూప్ 2విభాగం నుండి ఎస్ కీర్తన, వై లిఖిత్ గ్రూప్ 3విభాగంలో కె వినయ్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్స్ కాపా కార్తికేయ, స్ఫూర్తి, సుష్మ ప్రిన్సిపల్ సత్యమూర్తి, మేనేజర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయుల బృందం, కోచ్ గోపీచంద్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అభినందించారు.

కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ మాస్ ప్రీమియం ఆటోమేకర్ అయిన కియా ఇండియా, ఈరోజు తన మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ వాహనం, కారెన్స్ క్లావిస్ ఈవీ ని విడుదల చేసినట్లు కియా మేనేజింగ్ డైరెక్టర్ గంగూలీ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ధర రూ.17.99 లక్షల నుండి ప్రారంభమవుతుందన్నారు. కాబోయే ఈవీ కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన కార్నెస్ క్లావిస్ ఈవీ, స్థోమత విషయంలో రాజీ పడకుండా స్థలం, తెలివితేటలు, సరళత్వం ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుందని తెలిపారు. స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో సుదీర్ఘ రోడ్ ట్రిప్ అయినా, త్వరిత వారాంతపు విహారయాత్ర అయినా, లేదా సాధారణ నగర ప్రయాణం అయినా, కార్నెస్ క్లావిస్ ఈవీ అన్నింటినీ సులభంగా నిర్వహించడానికి నిర్మించబడిందని తెలిపారు. దీని సమగ్ర డిజైన్, సాటిలేని పనితీరు ఎంపిక చేసిన కొద్దిమందికి మించి ఎలక్ట్రిక్ మొబిలిటీని అందరికీ అందించాలనే కియా ఆశయాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఇది మూడు ప్రధాన స్తంభాలపై నిర్మించబడిందని, నిరూపితమైన ప్రపంచ ఈవీ సాంకేతికత, డ్రైవింగ్ అనుభవాన్ని సులభతరం చేసే అధునాతన లక్షణాలు, మొబిలిటీ, సరళత్వం, కలిసి ఉండడం అనే మా ప్రత్యేకమైన తత్వశాస్త్రం అని, భారతదేశ మొట్ట మొదటి ఎలక్ట్రిక్ ఆర్‌వీ అయిన కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆశయం, కలిసి ఉండే దేశం కోసం ఆలోచనాత్మకంగా నిర్మించబడిందని చెప్పారు.

22 ఎ భూముల పరిశీలన

ప్రజాశక్తి విసన్నపేట : మండలం లోని స్థానిక విస్సన్నపేట, వేమిరెడ్డిపల్లి గ్రామాల్లో 22 ఏ భూములను బుధవారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి పరిశీలించారు. అనంతరం 22 ఏ భూములు రిజిస్టర్ నుండి తొలగించేందుకు దరఖాస్తు చేసిన అర్జీలను, విస్సన్నపేట ఇళ్లస్థలాలకు కేటాయించబడిన ప్రభుత్వ లేఔట్, జిఓ.ఎం ఎస్. నెంబర్.30 డొంక, పోరంబోకులోని ఇళ్ల స్థలాలను పరిశీలించారు. అనంతరం కొండపర్వ గ్రామంలోని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న వసతులను, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి ఆర్ఐబి సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ రహిత జిల్లాకు కృషి అభినందనీయం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : క్షయ వ్యాధి నివారణ, నియంత్రణ పట్ల ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని సెంట్రల్ టీబీ డివిజన్ బృంద సభ్యులు పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ టీబీ డివిజన్ బంద సభ్యులు బుధవారం విజయవాడలో పర్యటించారు. ఏపీఐఐసీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాధి నిర్ధారణ, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇచ్చే మందులు, వ్యాధి బారినపడకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దార్థ వైద్య కళాశాలలోని సీడీఎస్‌టీ-టీబీ ల్యాబ్‌ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించి, సంతప్తి వ్యక్తం చేశారు. నిక్షయ్ మిత్రల ద్వారా పౌష్టికాహార కిట్ల పంపిణీ వివరాలను తెలియజేశారు. ప్రతిగ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పర్యటనలో భాగంగా కేంద్ర బంద సభ్యులు నిక్షయ్ మిత్రాలతో మాట్లాడారు. వాసవ్య మహిళా మండలి.. అపోలో ట్రైర్స్ హెల్త్‌కేర్ సెంటర్ మద్దతుతో చికిత్స పొందుతున్న రోగులకు ఆహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ చాంఫియన్లతో సంభాషించి వారిని పతకాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డా. భావనీసింగ్ కుశ్వహ, డి.ధర్మారావు, గంగాధర్ దాస్‌తో పాటు రాష్ట్ర టీబీ అధికారి డా. టి.రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

నిక్షయ్ మిత్రాలను పతకాలతో అభినందిస్తున్న దృశ్యం

శామ్‌సంగ్ స్మార్ట్ మానిటర్లపై ప్రారంభ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన నూతన స్మార్ట్ మానిటర్‌ల శ్రేణిని విడుదల చేసింది అని సంస్థ మార్కెటింగ్ హెడ్ జి.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆఫర్ ఈ నెల 20 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా రూ.3వేల వరకు తక్షణ పొదుపును పొందవచ్చని, ఈ సిరీస్‌లో ఫ్లాగ్‌షిప్ 4కె క్యూడీ-ఓఎల్ఈడీ మానిటర్ ఎం9, తాజా మోడల్ ఎం8, స్మార్ట్ పనితీరుతో మెరుగుపరచిన ఎం7 వేరియంట్లు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిలోనూ ఆధునిక ఏఐ సామర్థ్యాలు ఉండటంతో, వినియోగదారులు ఒకే పరికరంలో వీక్షణ, వర్క్, గేమింగ్ అనుభవాలను సులభంగా ఆస్వాదించవచ్చని తెలిపారు. అన్ని ఎలెక్ట్రానిక్, శాంసంగ్ షోరూంలో పొందొచ్చని అన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దని నిరసన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రజలపై విద్యుత్ భారాలు వేసి, అదానికి లాభాలు చేకూర్చేందుకే విద్యుత్ స్మార్ట్ మీటర్లను తీసుకొచ్చారని సిపిఎం విజయవాడ పశ్చిమ కార్యదర్శి బోయి సత్తిబాబు ఆగ్రహించారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై సిపిఎం పోరుబాటలో భాగంగా సిపిఎం విజయవాడ పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ కొండ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తున్న బిజెపి, టిడిపి, జనసేనల విధానాలను అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించకుండా ప్రజలే అడ్డుకోవాలని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ల దోపిడీపై వైయస్ జగన్ నోరుమెదపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ మీటర్ల విచిత్ర వేషధారణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గాదె ఆదిలక్ష్మి, సూరిబాబు, రాజు పాల్గొన్నారు. **విజయవాడ :** ప్రజలకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించవద్దని, బలవంతంగా దొంగచాటుగా బిగిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బి.రమణారావు హెచ్చరించారు. స్మార్ట్‌మీటర్లను ఇళ్లకు బిగించ వద్దని కోరుతూ సింగ్‌నగర్‌పాయకాపురం విద్యుత్ వినియోగదారులు ప్రకాష్‌నగర్ విద్యుత్ కార్యాలయం వద్ద బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఎలక్ట్రికల్ ఎ.ఇ శ్యామ్ సుందర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలని, ఇళ్లకు బిగించిన మీటర్లను రద్దు చేయాలని ప్రజలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, జి.ఝాన్సీ రాణి, ఎస్.కె పీరు సాహెబ్ తదితరులున్నారు.

ప్రకాష్ నగర్ వద్ద అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గాంధీ కొండ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన....

వెంచర్ అక్రమ నిర్మాణం అడ్డగింత

ప్రజాశక్తి - మైలవరం : అక్రమ వెంచర్ల నిర్మాణంపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. మండలంలోని చంద్రుగూడెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు కొన్ని రోజులుగా వెంచర్ నిర్మాణ పనులు చేస్తున్నారు. బుధవారం సాయంత్రం పంచాయతీ అధికారులు ఆ పనులను అడ్డుకున్నారు. వివరాల్లోకెళ్తే చంద్రగూడెం గ్రామంలో 386/1ఎ, 389/2ఎ, 97/1ఎ సర్వే నంబర్లలో 16 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో సిఆర్‌డిఎ పర్మిషన్ లేకుండా కొంతమంది ప్లాట్లుగా విభజించి గ్రావెల్‌తో రహదారులు ఏర్పాటు చేస్తుండగా చంద్రగూడెం సెక్రటరీ మీరా సాహెబ్, వీఆర్వో, రవి, పంచాయతీసిబ్బంది అక్రమ లేఅవుట్ వద్దకు చేరుకొని పర్మిషన్‌కు సంబంధించిన కాగితాలు ఇవ్వమని అడగటంతో తెల్ల మొకాలు వేశారు. సిఆర్డిఎ పర్మిషన్ ఉన్న స్థానిక పంచాయతీ వారికి కనీసం సమాచారం ఇవ్వకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ దగ్గర ఉన్న వెంచర్‌కు సంబంధించి పర్మిషన్లు, పొలం డాక్యుమెంట్లో అన్ని వివరాలను పంచాయతీ వారికి తెలపాలని సూచించారు. మా అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. ఉన్నతాధికారుల దృష్టికి అక్రమ వెంచర్నిర్మాణం గురించి తీసుకు వెళ్తామని సెక్రటరీ తెలిపారు. దీంతో ట్రాక్టర్లు, డోజర్లు, టిప్పర్లతో పనులు చేస్తుండగా ఆ పనులను నిలిపివేశారు.

సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - నందిగామ :

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రజలు ఇక్కట్ల పాలవు తున్నారు. రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులన్నీ చీకటిగా ఉండటంతో పాదచారులు ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు ఇక్కట్లపాలవుతున్నారు. ట్యూషన్ పాయింట్ల నుండి, స్కూల్, కాలేజీ నుండి ఇంటికి తిరిగి వెళ్లే పిల్లలకు ఇబ్బందికరంగా తయారైంది. అసలే దొంగతనాలు చైన్ స్నాచర్లు ఎక్కువైన ఈ సమయంలో వీధి దీపాలు లేకపోవడం శోచనీయం. విజయరామన్ హాస్పిటల్ రోడ్డు, చందమామ పేట, రైతు పేట డౌన్ మొత్తం, కేడీసీసీ బ్యాంకు పక్కన ఏడో వార్డు, ఎనిమిదో వార్డ్, అనాసాగరం మొక్కపాటి కాలనీ, నెహ్రూనగర్, జానకి రామయ్య కాలనీ, బిసికాలని, డివి ఆర్ కాలనీ, ఉమాకాలనీ, చక్రాల బజార్ తదితర ఏరియాల్లో వీధిలైట్లు వెలగడం లేదు. మెయిన్ రోడ్లలో అక్కడక్కడ సచివాల సిబ్బంది ప్రైవేట్ వర్కర్లతో లైట్లు వేసి మమ అనిపిస్తున్నారు.

తాగునీటికి కటకట

నందిగామలో తాగునీటికి కటకటలాడాల్సి వస్తోంది. వారం పది రోజుల నుండి మంచి నీరు రాక తాగునీటికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా మొక్కుబడిగా అందిస్తున్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వారం పైబడి సమ్మె చేస్తున్న మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోవడం లేదు. కార్మికులకు రాజకీయాలు అంటగడుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వారం పది రోజుల నుండి సమ్మె చేస్తున్న కమిషనర్ స్పందించడం లేదు. వీధి లైట్లు వెలగకపోయినా పట్టించుకోవడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.